## ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలి




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## ఆపదలో అప్పన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 122 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 30 ఏప్రిల్ 2025


# నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ



**హైదరాబాద్,29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు– సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన వివరాలు 2లో



# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

- సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ
- భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ వివరాలు 2లో

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

- రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**వరంగల్,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక వివరాలు 2లో

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

- లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు
- చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,29(పిసిడబ్ల్యూ న్యూస్):**మిస్ వరల్డ్ పోటీలను అయతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో వివరాలు 2లో



# ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

- ముగ్గురు కార్మికుల దుర్మరణం

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది.పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి వివరాలు 2లో



# గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు నర్సింగ్ విద్యార్థుల దుర్మరణం

**గద్వాల,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు–చేసుకుంది. జిల్లా కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఐదుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడని వారిని గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు– వైద్యులు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ నుంచి హాస్టల్ కు వెళ్లే క్రమంలో బస్ పాయింట్ దగ్గర ఆగినప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గద్వాల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థిణులు మృతి చెందడం పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర వివరాలు 2లో

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు
- ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్,29(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. వివరాలు 2లో

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు - పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సంకేతం - కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

- కేంద్రం నివేదకను తప్పుపట్టడం దుర్మార్గం
- సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటిపాటుచేశారు
- అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా..?
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,29(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురు దాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిం చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభ కోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా వివరాలు 2లో

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరులోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷-లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు. కార్మికుల మృతితో గ్రామస్తులు కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.

## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రాజనర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న అమ్మాయిలు, చిన్న వయసులోనే ఇలా మరణించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సంతోష్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, మృతుల కుటుంబాలకు అండగా ఉండాలని వారికి సూచించారు. ఇదే ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న మరో విద్యార్థినికి అవసరమైన వైద్య సాయం అందించాలని కలెక్టర్‌ను, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మంత్రి సానుభూతి ప్రకటించారు. మరణించిన విద్యార్థిణుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

# కర్రెగుట్ట చుట్టూ మందు పాతరలు

### - ఆచితూచి అడుగేస్తున్న బలగాలు

**ములుగు,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఎనిమిది రోజులుగా కేంద్ర బలగాలు కర్రెగుట్ట అడవులను తమ ఆధీనంలోకి తీసుకొని మావోయిస్టుల కోసం అన్వేషిస్తున్నాయి. వేలాది కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను నిరంతరంగా చేపడుతున్నాయి. సుమారు వెయ్యి మంది మావోయిస్టులు కర్రెగుట్టల్లోని సొరంగాలలో ఉన్నారనే సమాచారం మేరకు కూంబింగ్ బలగాలు ఆ దిశగా వేట కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని చత్తీస్‌గఢ్ పోలీసులు ధ్రువీకరించారు. అయితే, కర్రెగుట్టల చుట్టూ మావోయిస్టులు భారీగా మందుపాతరలు అమర్చడంతో కూంబింగ్ ఆపరేషన్ ఆలస్యమవుతోందని తెలుస్తోంది. మావోయిస్టులు అమర్చిన సుమారు 100కు పైగా బాంబులను కేంద్ర బలగాలు నిర్వీర్యం చేసినట్లు- సమాచారం. మావో యిస్టులు బీరు బాంబులను సైతం అమర్చగా వాటిని చూసిన కేంద్ర బలగాలు ఆశ్చర్యం వ్యక్తం పరుస్తున్నట్లు- తెలుస్తోంది. కర్రెగుట్టల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు- జోరుగా ప్రచారం జరుగుతుండటంతో కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేశాయి. ఇదిలా ఉండగా కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి.

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరీలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
- పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం
- కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. 'ఎన్‌డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# ఆపరేషన్ కగార్‌ని నిలిపివేయాలి

- ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం

### కలిగించొద్దు: మంత్రి సీతక్క వెల్లడి

**వరంగల్,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.



# ఆపదలో అప్పన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

- ఆపదలో అన్న అంటే నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు
- దీనజనులకు జన బాంధవుడిలా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు
- సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపదలో ఉన్నవారిని, అక్కున చేర్చుకుని, నేనున్నా అంటూ కుటుంబానికి భరోసా ఇస్తున్నది సీఎం రిలీఫ్ ఫండ్ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65, 66వ డివిజన్ల హసన్పర్తి మండల పరిధిలో గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 63 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు రూ. 23లక్షల 03వేల 500 విలువ గల చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ,అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను రూ. 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని,పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాల కతీతంగా మద్దతు పలకాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని సుధీర ప్రాంతాల నుంచి నా దగ్గరికి డబ్బులు ఖర్చు రాకుండా మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 809610 7107 నెంబర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు అయ్యాల రామిరెడ్డి, కనపర్తి కిరణ్, డివిజన్ల, హసన్పర్తి మండల పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు

- పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట
- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ మండలంలో తానేదార్ పల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఒక్క తానేదార్ పల్లి గ్రామంలోనే 112ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వాళ్ళు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 600 అడుగులు మించకుండా ఇళ్ల నిర్మాణం చేసుకోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం లోగ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆ దిశగా అధికారులు, లబ్ధిదారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, రూ. 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి విషయంలో 15ఏళ్ళు నష్టపోయమని అన్నారు. ఎమ్మెల్యే ఎవరు అంటే చెప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే ఎవరు అంటే కడియం శ్రీహరి అని గర్వంగా చెప్పుకునే విధంగా నా పని తీరు ఉంటుందని స్పష్టం చేశారు. ఒక్క ఏడాదిలోనే రూ. 800కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. వందల ఎకరాలు, వేల కోట్లు అక్రమంగా సంపాదించుకున్న వారు ఈ రోజు మాట్లాడుతున్నా రని ఏద్దేవా చేశారు. త్వరలోనే విశ్వనాథపురం క్రాస్ రోడ్ నుండి తమ్మడపల్లి (జీ) వరకు డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలని కోరారు. హౌసింగ్ పీడీ, తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- యువకులతో కలిసి క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఏప్రిల్ 29(పీసీడబ్ల్యూ న్యూస్):** క్రీడలు దినచర్యలో భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రతీ నిత్యం ప్రజా సేవలో, నియోజకవర్గ అభివృద్ధి పనులలో బిజీగా ఉండే మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాసేపు యువకులతో కలిసి ఆటవిడుపుగా క్రికెట్ ఆడి సందడి చేశారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్బంగా టోర్నమెంట్ లో ఫైనల్ కు చేరిన జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు, స్థానిక నాయకులు కోరగా ఎమ్మెల్యే క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టుకొని క్రిజ్ లోకి వచ్చి యువకుని బౌలింగ్ లో బౌండ్రి బాది అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఏడు పదుల వయసు దాటినా ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని నిరూపించారు. దింతో అక్కడ ఉన్న క్రీడాకారులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహంపై పోస్టర్ ద్వారా అవగాహన

- బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవు
- జిల్లా సంక్షేమాధికారి ధనమ్మ, కురవి మండల తాసిల్దార్ శ్వేత



**కురవి, ఏప్రిల్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం రోజున అక్షయ తృతీయ పురస్కరించుకొని బాల్య వివాహాలు జరగటానికి అవకాశం ఉండటం తో బాల్య వివాహా నిషేధ చట్టం 2006 పై కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ) దనమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను, వివరించారు. కురవి దేవాలయ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అధికారులు, పురోహితులు, ఆలయ సిబ్బంది అందరూ కలసి కట్టుగా పనిచేయాలని, అలాగే బాల్య వివాహాలు జరిపించే వారి వివరాలను చైల్డ్ హెల్ప్ లైన్ ,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని , బాల్య వివాహాలు జరిపించే వారిపై చట్టరీత్య చర్య తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమ అనంతరం మండల రెవిన్యూ అధికారి శ్వేత ద్వారా బాల్య వివాహం పై పోస్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డోర్నకల్ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మి ,ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డి సి పి యు), బాలల సంరక్షణ అధికారులు నరేష్, వీరన్న, రమేష్ ,చైల్డ్ హెల్ప్ లైన్ (సి.హెచ్.ఎల్) కో ఆర్డినేటర్ వెంకటేష్, అనిల్, కల్యాణి , దేవాలయ సిబ్బంది రవికుమార్, విజయ ,పూజారులు శ్రీనివాస్ ఆంగన్వాడీ టీచర్లు (ఏ డబ్ల్యు టి ఎస్), దేవాలయ సిబ్బంది, పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** భూ భారతి చట్టంపై రైతులందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి విచ్చేసిన రెవిన్యూ గృహ నిర్మాణ , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, మంగళవారంవర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ మమూనూర్ ఎయిర్పోర్ట్ నందు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం రిలీఫ్ ఫండ్

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హనుమకొండ, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**పేద ప్రజల అప్పన్న హస్తం, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు భరోసానిచ్చే సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎందరివో జీవితాలను నిలబెడుతుందని స్టేషన్ గన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన శాగంటి యాకయ్య, తండ్రి పోశయ్య అనారోగ్యంతో బాధపడుతూ.. చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో.., వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ. 4లక్షల 75వేల రూపాయల ఎల్ఓసి ని బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముషీరాబాద్ స్పెషల్ ఆర్ఐ మహేష్ జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** ముషీరాబాద్ మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ స్పెషల్ ఆర్ఐ జన్మదిన వేడుకలను మంగళవారం కేక్ కట్ చేసి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండల కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ చందన, ఆర్ఐ జ్యోతి, రాము, ప్రణీత్, శివ, వీరేష్, ఫహద్ అల్ హాసన్, జమాలోద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.



# ముస్లిం విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ తగదు..

- మతతత్వ ధోరణులు కలిగిన ప్రొఫెసర్లు, లెక్చరర్ల తీరుతో ప్రయివేటు కళాశాలలకు చెడ్డపేరు
- ఇలాంటి వారిని గుర్తించి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు తక్షణమే తొలగించాలి
- ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి...



**కరీంనగర్ జిల్లా, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ముస్లిం విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ తగదని ఓ వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపక వర్గానికి విద్యా వ్యవస్థకే కలంకమని తద్వారా ఆయా ఇంజనీరింగ్ ఫార్మా ఎంబీఏ ఎంసీఏ ఉన్నత విద్య కు సంబంధించిన కళాశాలలకు చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉందని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో మెయింటర్ అయిన ఒక మహిళా ప్రొఫెసర్, ముస్లిం విద్యార్థులను జాతి పేరుతో కించపరచడం, దాయాది దేశమైన పాకిస్తాన్తో విద్యార్థులను పోల్చడం, మీ జాతితో దేశానికి ప్రమాదం ఉందని చెప్పడం జరిగిందని వెంటనే అదే రోజు సదరు ఇంజనీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని తక్షణమే తాను పోలీసుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడం జరిగిందన్నారు. మంగళవారం కళాశాలకు వెళ్లి సదరు కళాశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడడం జరిగిందని, సదరు మహిళా ప్రొఫెసర్, విద్యార్థులకు జరిగిన అంశంపై విచారం వ్యక్తం చేసి, క్షమాపణలు కోరినట్లు ప్రిన్సిపాల్ తమకు చెప్పారని, ఈఅంశాన్ని సద్దుమణిగేలా చొరవ తీసుకున్నట్లు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ హామీ ఇచ్చారని చెప్పారు. మతతత్వ ధోరణులను కలిగిన ప్రొఫెసర్లు, లెక్చరర్లు, టీచర్లు, ఆయా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉన్నట్లయితే తక్షణమే వారిని గుర్తించి సదరు విద్యా సంస్థల యాజమాన్యాలు తక్షణమే తొలగించాలని, వీరి తీరుతెన్నులతో, మీవిద్యాసంస్థలకు అడ్మిషన్ల పరంగా తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు చెడ్డ పేరు వస్తుందన్నారు. గంగా జమున తెహజీబ్కు ప్రతిరూపమైన కరీంనగర్ జిల్లాలో ముఖ్యంగా విద్యా సంస్థల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం సంభ్రమాశ్చర్యానికి గురిచేసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశాలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని గులాం అహ్మద్ విజ్ఞప్తి చేశారు. తామిచ్చిన సమాచారం మేరకు తక్షణమే స్పందించిన పోలీసు శాఖ అధికారులకు గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ముదిరాజ్ కులస్తులు

**రామడుగు, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా 31 లక్షల రూపాయలు కేటాయించిన సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను రామడుగు ముదిరాజ్ కులస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా పునర్నిర్మాణానికి నోచుకోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా నిర్మించుకోవడానికి తన వంతు సహాయం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దీనికి సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులకు, సొసైటీ సభ్యులకు, ముదిరాజ్ యువతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిట్టవేణి రాజు, సదరు పెద్దమనిషి జిట్టవేణి రమేష్, వైస్ చైర్మన్ నీలం రవి, డైరెక్టర్లు, పెద్దమనుషులు ఉత్తం రాయమల్లు, సామంతుల తిరుపతి, రాగం రాజయ్య, మామిడి సుదర్శన్, రాగం వెంకటి, జిట్టవేణి అంజిబాబు, పెసరి రాజమౌళి, సామంతుల తిరుపతి, రాగం లచ్చయ్య, ఈగ రాజేశం, రాగం సంపత్, చిలువేరి కనకయ్య, ఉప్పరి మహేష్, నీలం లక్ష్మణ్ బొమ్మరివేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కార్ యాక్సిడెంట్ అయ్యి హాస్పటల్లో చికిత్స పొందుతున్న నిరుపేద వ్యక్తి వైద్యానికి ఆర్థిక సహాయం

- అయిలి మారుతి ప్రొఫెసర్ జయశంకర్ పౌండేషన్ చైర్మన్





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రేగొండ మండల కేంద్రంలోని నీరుపేద కుటుంబానికి చెందిన కూరాకుల వెంకటేష్ మొబైల్ రిపేర్ షాప్ లో పని చేసుకుంటూ అతని భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదశాత్తు కార్ ఆక్సిడెంట్ కావడంతో అతనిని వెంటనే హనుమకొండ లోని గార్డెన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది వారిది నిరుపేద కుటుంబ కావడంతో అతని వైద్యం కోసం వారి కుటుంబం దాతల సహకారం కోరడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మారుతి వెంటనే గార్డెన్ హాస్పిటల్ కు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అలాగే వెంకటేష్ గారితో మాట్లాడి నీకేం కాదని అతనికి మనోధైర్యాన్ని కల్పించారు అనంతరం డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రేగొండ మండల ఇంచార్జ్: ఆకుల ప్రతాప్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు

# ప్రశాంతతతోనే శుభ పరిణమాలు...

- వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ





**కరీంనగర్ రూరల్,ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** సౌందర్యలహరి పారాయణం నిర్వహిస్తున్న పురాణం మహేశ్వర శర్మ,శతచండీ మహాయాగం నిర్వహిస్తున్న పురాణం మహేశ్వర శర్మ, ఋత్వికులు.శత చండీపారాయణం చేస్తున్న ఋత్వికులు. మనసు ప్రశాంతంగా ఉంటేనే శుభ పరిణమాలు జరుగుతాయని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ అష్టమ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజైనా మంగళవారం శతచండీ మహాయాగాన్ని కొనసాగించారు. సుహాసినీలు సౌందర్యలహరి పారాయణం చేసారు. ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు కష్టకాలంలో మనసును ప్రశాంతంగా ఉంచుకోవా లన్నారు. ప్రశాంతమైన మనసులో శుభకరమైన ఆలోచనలు ఉత్పన్నమౌతాయని సమస్యలకు పరిష్కారాలు గోచరిస్తాయన్నారు. శాంతచిత్తులు రాగ ద్వేష క్రోధ రహితులవుతారన్నారు. మనం అంతులేని కోరికలతో అశాంతిని సృష్టించుకుంటు న్నమన్నారు. పంచేంద్రియాలు పనిచేస్తున్నంత కాలం మనిషిని అసంతృప్తి పీడిస్తునే ఉంటుందన్నారు. కోరికలు తీరనప్పుడు కోపం ప్రజ్వరిల్లుతుందని ఆశాంతితో మనసు బరువెక్కుతుందని, ఆ్యశాంతి ఆధర్మాన్ని ప్రోత్సహిస్తుందని మనిషిని పతనావస్థకు చేరుస్తుందన్నారు. సత్వగుణ సంపన్నులకు శాంతమే భూషణమవుతుందన్నారు. ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, దేసు ప్రదీప్, శీతల్, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఏప్రిల్ 29 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి కళ్యాణ లక్ష్మితో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగంగాధర మండలం మధురానగర్ లో వివిధ గ్రామాలకు చెందిన 131 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 31 లక్షల 15 వేల 196 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మితో తెలంగాణ రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోంది. మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలల్లో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించింది.మహాలక్ష్మి పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించింది.గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును, 500 రూపాయలకే సిలిండర్ను అందజేస్తూ మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంది.ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తోంది.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలి.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న, సత్తు కనుకయ్య,వేముల అంజి,ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రాము తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- భూ భారతి చట్టం పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్న ఎమ్మెల్యే నాగరాజు






**హనుమకొండ, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సందర్భంగా మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఉర్సుగుట్ట నాని గార్డెన్స్ నందు స్థానిక శాసన సభ్యురాలు అటవీ పర్యావరణ , దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన నిర్వహించిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెవిన్యూ గృహ నిర్మాణాల, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, నగర మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యూ ఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. భూ సమస్యల్లో పెండింగ్ సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా అవకాశం ప్రజలకు దొరికిందని అన్నారు. ధరణి చట్టంలో ఆర్ఓఆర్ మ్యుటేషన్లో వివాదాలు ఉంటే కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఈ వివాదాలపై అప్పీల్ చేసుకునే అవకాశం లేదని తెలిపారు. భూ భారతిలో అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, వారం రోజుల గడువుతో నోటీసులు ఇచ్చి సమస్యను పరిష్కరించడానికి వీలుందని వెల్లడించారు. ధరణి కారణంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ వివాదాలను ఈ కొత్త చట్టం ద్వారా పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి ద్వారా మన భూమికి నాలుగు దిక్కుల ఎవరెవరు ఉన్నారు, వాటి సర్వే నంబర్లతో కూడిన మ్యాప్ ఉంటుందని తెలిపారు. దీనివల్ల మన భూమి హద్దులను ఎవరూ చెరపలేరని అన్నారు. భూ భారతి చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు, రైతులకు అర్థమయ్యే సరళమైన భాషలో ముఖ్యమైన అంశాలను తెలిపే విధంగా కరపత్రాన్ని రూపొందించి గ్రామాలలో ప్రజలకు అందించాలని కలెక్టర్ కి సూచించారు. ధరణిని అడ్డం పెట్టుకొని గత పాలకులు వేల ఎకరాలను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఆర్డివో సత్య పాల్ రెడ్డి, ఉమారాణి, ఎమ్మార్వోలు ఇక్బాల్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు అమలు చేయాలి

- కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని జేఏసీ ఆధ్వర్యంలో జీఎం పర్సనల్‌కి వినతిపత్రం





**గోదావరిఖని,ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం ఏప్రిల్ 29 రోజున సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని జిఎం కార్యాలయంలో జిఎం పర్సనల్ కిరణ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సి.ఐ.టి.యు, రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిలి, టి.యు.సి.ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఐ.ఎఫ్.టి.యు, రాష్ట్ర అధ్యక్షులు కె విశ్వనాథ్, టి.సి.కె.ఎస్, అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఏ.ఐ.ఎఫ్.టి.యు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మిక చట్టాలు అమలు చేయడం లేదు. చట్టాల లో రూపొందించిన వాటిని అమలు చేయకుండా దోచుకుంటుంది. ఈనాడు సింగరేణి వస్తున్న లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగి ఉన్నది. ప్రభుత్వ అధికారి సింగరేణి సంస్థకు చైర్మన్ అయి ఉండి ప్రభుత్వం రూపొందించిన చట్టాలు సింగరేణిలో అమలు కాకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయం. ఏండ్ల తరపడి తమ జీవితాలను సింగరేణి సంస్థకు దాదా దత్తం చేసిన కాంట్రాక్టు కార్మికులకు గుండు సున్నా మిగులుతున్నది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సింగరేణిలో కార్మిక చట్టాల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లిఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రామస్వామి, దాముక లచ్చన్న రవి సమ్మయ్య శంకర్ వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

# జీవించే హక్కును కాలరాస్తున్న ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులు

**● పెర్క సునీత, పిఓడబ్ల్యూ (విముక్తి) అధ్యక్షతన జరిగిన చర్చాగోష్టిలో స్పష్టం చేసిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు**

**● ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్**




**హైదరాబాద్ ఏప్రిల్ 29 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఉగ్ర భూతం, ఆపరేషన్ కగార్ రెండు కూడ దేశ ప్రజలకు ప్రమాదం అని, అవి జీవించే హక్కును కాలరాస్తున్న అమానవీయమైన దాడులకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైనదని జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. 2025, ఏప్రిల్-28, సోమవారం రోజు సాయంత్రం, దళిత సంక్షేమ భవన్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, కాప్రా, మేడ్చల్ లో పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన "జమ్మూలో ఉగ్రదాడి మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న వరుస దాడులపై చర్చా కార్యక్రమం" వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. మానవత్వాన్ని మంట గలిపే ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎం.డి. పాషామియా, టి.కాలేషా ప్రకటించారు. మతం పేరుతో ఉన్మాద ప్రేరేపిత ఉగ్రదాడులు, ఆర్ఎస్ఎస్ ఏజెండాలో బాగమైన ఒకేచట్టం, ఒకేమతం, ఒకే రాజ్యాంగ లక్ష్య సాధనకు మణిపూర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో విద్వేషపూరిత ఘర్షణలు, ఆపరేషన్ కగార్ పేరుతో వరుసగా జరుగుతున్న దాడులు అన్నికూడ కార్పొరేట్ సంస్థల దోపిడీకి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణం అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆపరేషన్ కగార్ పై స్పందిస్తున్నారని, దశాబ్ధాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, క్రొవోత్తుల ప్రదర్శనలు జరిగాయాని, ఆదివాసి ప్రజలను అపరేషన్ కగార్ పేరుతో హతమార్చడం అప్రజాస్వామికం అని, వెంటనే శాంతి చర్చల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, నగేష్ డిమాండ్ చేశారు. వైధిక బ్రాహ్మణీయ మనువాద కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే జమ్మూలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆదివాసులను, వారికి మద్దతుగా నిలబడిన మావోయిస్టులను కగార్ పేరతో చంపడాన్ని ఖండిస్తూ, వెంటనే శాంతి చర్చలు జరపాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదన్న, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, డిమాండ్ చేశారు. మధ్యభారత దేశంలో 600 సైనిక క్యాంపులు, 7 లక్షల కేంద్ర మిలటరీ బలగాలు గత పదిహేను నెలలుగా ఆదివాసులను, వారి న్యాయమైన, ప్రజాస్వామికమైన 1996 పేసా చట్టం లాంటి అటవీ హక్కుల సంరక్షణకు పాటుపడుతున్న మావోయిస్టులను ఇప్పటిదాకా సుమారు 500 మందిని ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చారని, బుద్ధి జీవులు, మేదావులు, ప్రజలు ఐక్యంగా జీవించే హక్కును నిలబెట్టుకోవాలని, ఆపరేషన్ కగార్ అంటే? అంతిమ యుద్ధం అని గ్రహించి, ఆదివాసి ప్రజలపై జరుపుతున్న ఈ యుద్దాన్ని ఆపడానికి శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా ఒత్తిడి పెంచాలని పౌర సమాజానికి పిడిఎం చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. జమ్మూలో ఉగ్రదాడి జరిగిన, ఒక గంటన్నర తర్వాత భద్రతా దళాలు ఘటన స్థలానికి చేరుకున్నాయంటే? పర్యాటకుల పట్ల కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, మతం పేరు తెలుసుకొని కాల్పులు జరిపారని మీడియా ముందు చెప్పాలని ఒకపసిబిడ్డ తల్లిని పట్టుకుని స్థానిక బీజేపీకి చెందిన వ్యక్తి బెదిరించిన తీరు మానవత్వానికి, సభ్యసమాజానికే మాయనిమచ్చ అని, అమాయక గిరిజన ప్రజల హక్కుల ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పపడడాన్ని కవి, రచయిత ఎస్.కె.మీరా ఖండించారు. 28 రకాల అపారమైన అటవీ ఖనిజ సంపదలను ఆదానీ, అంబానీ లాంటి బడాబాబుల దోపిడీకి కట్టబెట్టెందుకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల బూచిని చూపించి, ఆదునిక యుద్ద పరికలతో ఆదివాసులను కాల్చి చంపుతున్నారని, ఉగ్రవాదం తన లక్ష్య సాధనకు అమాయక ప్రజలను పొట్టన పెట్టుకోవడాన్ని పీకేఎం జాన్ తీవ్రంగా మండిపడ్డారు.డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక విధానాలు కార్పొరేట్ల ప్రయోజనాలకోసం జరిగిన దాడులుగా భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, భహుజన రక్షణ సమితి జావేద్, విజయ్ శంకర్ అభివర్ణించారు. ఇప్పటిదాకా జరిగిన ఆదివాసి, మావోయిస్టు హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ చేపట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బుద్ధి జీవులు, మేదావులు ముందుకు తెచ్చిన శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ తన సంసిద్ధతను వ్యక్తం చేసిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడ శాంతి చర్చలకు సిద్ధపడాలని ఈ సందర్భంగా ఇఫ్టూ షేక్ షావలి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దళిత సంక్షేమ భవన్ జేసుదాసు, వికలాంగుల సంఘం అంజినేయులు, ముస్లిం కమిటీ సైయద్, వహీద్, ఇఫ్టూ బడిగే వెంకటేష్ తదితరులు ఈ చర్చా గోష్టిలో పాల్గొన్నారు.

# ముస్లింల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపట్టింది..

**● లక్షల కోట్ల విలువచేసే ఆస్తులు కలిగిన వక్ఫ్ బోర్డు ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలి.. ● బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర....**





**తిమ్మాపూర్,ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం చేపట్టిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం సోమవారం రోజున కొత్త పల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని, ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని, వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హొటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు.2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు.2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అద్వాన స్థితిలో ఉందని , ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు.వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని, దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హొటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేననే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బోనాల మోహన్, మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు,జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్మన్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,బూత్ అధ్యక్షులు బండి స్వామి,తమ్మణవేని మహేష్, గొల్లపల్లి మల్లేశం గౌడ్,సుద్దాల సతీష్,పుట్ట ఓంకార్,లెనిన్, సిరిసిల్ల నర్సయ్య, ఇజ్జగిరి హరీష్,వరుకోలు రాజయ్య,మల్లెతుల అశోక్, వినవంక అంజయ్య, కొత్తూరు శ్రీనివాస్, చిందం అంజి తదితరులు పాల్గొన్నారు.

## నిలిచి వున్న నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం డికొని ఇద్దరు మృతి



**జోగులాంబ,ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని కొత్త హౌసింగ్ బోర్డు టర్నింగ్ పాయింట్ దగ్గర నిలిచి వున్న నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం డికొని ఇద్దరు మృతి, మరీ కొందరి విద్యుర్థులకు గాయలు చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి సతీమణి బండ్ల జ్యోతి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశించారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థిల ను ఓదార్చారు

## ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డు ఎక్కిన రైతులు

**కాటారం :ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధి ఐకెపి సెంటర్లో వరి ధాన్యాం పోసి ఇప్పటికీ చాలా రోజులు అవుతున్న ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ధాన్యాన్ని కనుగొనుగోలు చేస్తలేరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో రైతులు మాట్లాడుతూ మొన్న కురిసిన వర్షానికి వడ్లు తడిసి మొలకలు కూడా వచ్చాయని వారు తెలియజేశారు. మేము కష్టం చేసిన దానికి ఫలితం రావాలంటే ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించి వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని రోడ్లపై ధర్నాలు చేయడం జరిగింది. ఈ మైదం మొగిలి, తూటి మనోహర్, దోమ తిరుపతి, జనగాం రాజబాబు, గట్టు మల్లేష్ బూడిదపల్లి, రేగులాగూడెం, దేవరాంపల్లి రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం

**భూపాలపల్లి :ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** తక్కళ్ళపల్లి శ్రీరాంరావు విధుల నిర్వహణలో నిబద్ధత, సేవాభావంతో సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న సందర్భంగా ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గజమాలతో సత్కరించారు. శ్రీరాం రావు కలెక్టరేట్ లో హెచ్ సెక్షన్ పర్యవేక్షకులుగా (తహసిల్దార్) విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సుదీర్ఘ కాలం రెవెన్యూ శాఖలో వివిధ హొదాలలో విధులు నిర్వహించారని శ్రీరాం రావు సేవలు అభినందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, కలెక్టరేట్ ఏఓ ఖాజా.మోహినుద్దీన్, అబ్బాస్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పురుమల్ల శ్రీనివాస్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి..

**● యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్...**



**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** 28 ఏప్రిల్ సోమవారం రోజున జిల్లా సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పార్టీ నాయకులపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే సస్పెండ్ చేయాలి అని జిల్లా ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్ డిమాండ్ చేశారు, కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో గతంలో కూడా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్, జిల్లా ఇంచార్జ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావులపై మరియు జిల్లా నాయకుల అనుచితంగా వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు, పార్టీ భవిష్యత్ లేదు అని కార్యకర్తలను అధైర్య పడేలా చేస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేసి కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకి అండగా ఉండాలని అన్నారు.పార్టీలో సమస్యలు ఉంటే నాలుగు గోడల మధ్యలోనే చర్చించాలి కానీ, కాదని బహిరంగంగా మీడియా ముందు పార్టీకి నష్టం కలుగజేసేల ఎవరైనా మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ మీనాక్షి నటరాజన్ హెచ్చరించిన సంగతిని పడాల రాహుల్ గుర్తు చేశారు.పార్టీ కోసం సంవత్సరాలుగా పనిచేసిన పార్టీలో ఉంటూ కాంగ్రెస్ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు పార్టీ ఇస్తుందని తెలియజేశారు, గతంలో మరియు ఇటీవల జరిగిన మీటింగ్ లో పురుమల్ల శ్రీనివాస్ జిల్లా నాయకులను విమర్శిస్తూ వాక్యాలు చేశారు, అసలు ఉమ్మడి జిల్లా నుండి మంత్రులుగా ఉన్న శ్రీధర్ బాబునా, లేక పొన్నం ప్రభాకర్ నా లేక ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ నా, ఎవరు పైని అక్కసు అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ నాయకుల మీద ఆరోపణలు చేయడం సహించబోమని హెచ్చరించారు, దీని వల్ల పార్టీ లో ఉన్న కార్యకర్తలు ఆందోళనలో పడే ప్రమాదం ఉంది.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పని చేసిన ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడవద్దని కోరారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికలకు రెండు నెలల ముందు పార్టీలో చేరి టికెట్ రాగానే ప్రత్యర్థి అయిన గంగుల కమలాకర్ తో కుమ్మకు అయి అసెంబ్లి ఎన్నికలో అస్త్ర సన్యాసం చేసి పార్టీనీ గాలికి వదిలేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి అబద్ధపు ప్రచారం లు చేస్తూ నాయకుల పై బురద జల్లడం చేస్తున్న పురుమల్ల శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్, రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ని కలిసి త్వరలోనే కోరుతామన్నారు.

# తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు...

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**జమ్మికుంట,ఏప్రిల్29(పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన భారత రాష్ట్ర సమితి 25 రజకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను మరో మారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు అన్నారు మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితునికి మూడెకరాల భూమి దళితున్ని ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు వాళ్లకు నెలకు 5000 రూపాయలు అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా నేరెళ్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక అడ్డుపైన దళిత యువకులను చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినారు మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడుగుతే సంకెళ్లు లేచి జైలుకు పంపించిన చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు మరియు దళిత గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం వెంచర్లు పెట్టుకొని వారి పొట్ట కొట్టి నాన్న ఇబ్బందులు చరిత్ర వారిది బిఆర్ఎస్ నాయకులదే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకం తో పాటు సెల్ఫ్ డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం లోన్స్, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం రైతు సోదరులు పండించిన సన్నాఫ్ వడ్లకు క్వింటాలకు 500 బోనస్ షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగ సోదరులు 30 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సుదీర్ఘ పోరాటం న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణపై అధ్యయనం చేయడానికి కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్త పర్యటన చేసిన తర్వాత కమిటీ రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ సబ్ కమిటీ ఏర్పాటు చేసి మంత్రులు నలమంద ఉత్తంకుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహా పొన్నం ప్రభాకర్ ధనసరి సీతక్క నేతృత్వంలో రిపోర్టును ప్రభుత్వానికి అందజేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి ఎస్సీలలో ఉన్నటువంటి మాదిగ మాల మరియు ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు తో పాటు బీసీ కుల గణన ఆధారంగా కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ఇచ్చిన ఆధారంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి బీసీ కులాలకు రిజర్వేషన్ ఫలాలను అందజేసిన ఘనత తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దక్కింది వామపక్ష తీవ్రవాద నిర్మూలన విషయంలో ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుపై సొంత పార్టీ నేతలే దాడి...!

- ఘటనపై పోలీసులకు ఫిర్యాదు



**పరకాల, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా.., ఆ సమావేశానికి హాజరై, తిరిగి తన నివాసానికి తన భర్త దేవేందర్ గౌడ్ తిరిగి వస్తున్నారని, ఈ క్రమంలో నర్సక్కపల్లి బస్ స్టాప్ సమీపంలో ఉన్న రైస్ మిల్ వద్ద ఒక ఆల్టో కారు, పల్సర్ బైక్ పై నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగూర్ల శ్రీనివాస్, నాగూర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, వెంకటేష్ లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ ను అటకాయించి నాపై దుర్భసలాడుతూ.., దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని, తన భర్తకు వారితో ప్రాణహాని ఉందని, నా భర్త పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని, తన భర్తకు నాకు రక్షణ కల్పించాలని కోరుతూ.. నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ భార్య నర్సక్క పల్లి ఎంపీటీసీ బుర్ర దీప పరకాల పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులు అనంతరం దీప మాట్లాడుతూ.. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుంటాడని, దేవేందర్ గౌడ్ పనితనం చూసి మండల అధ్యక్షుడిగా నియమించారని, ఇది ఓర్వలేని కొందరు వ్యక్తులు నా భర్త పై దాడి చేసిన వారిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. నా భర్త పై దాడి తీవ్ర అమానుషమైన దాడి అని, దీని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.



## హత్య కేసులో భార్యభర్తల అరెస్ట్

- అరెస్ట్ వివరాలను వెల్లడించిన పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ



**మంథని, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో ఈ నెల 28న జరిగిన పోలం కుమార్ హత్య కేసులో ఇద్దరు నిందితులను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ వెల్లడిరచారు. ఈ హత్య కేసులో దొంగతుర్తి గ్రామానికి చెందిన భార్యభర్తలు వేల్పుల సంతోష్, వేల్పుల శ్కెలజలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలం కుమార్ ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, గత కొన్ని రోజులుగా మృతుడు శ్కెలజలు సన్నిహితంగా ఉండడంతో శ్కెలజ ఫోన్ ద్వారా వారిరువురు ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారని గుర్తించిన సంతోష్ వారి మధ్య అక్రమ సంబంధం ఉందని భావించి అతని భార్య శ్కెలజను మందలించగా ఆమె అతనికి భయపడి కుమార్ తన వెంట పడుతున్నాడని తెలిపిందని, అప్పటి నుండి మృతుడ్కెన కుమార్‌కు దూరంగా ఉంటుందని, సంతోష్ తన భార్య జోలికి వస్తే బాగుండదని కుమార్‌ను కుడా బెదిరించాడని తెలిపారు. ఈ క్రమంలో మృతుడు తనకు శ్కెలజకు మధ్య సంబంధం ఉందని వారి బంధువులతో చేపుతున్నాడని, అతను శ్కెలజకు ఫోన్ చేస్తున్నాడని కోపం పెంచుకున్న నిందితులు అతడిని చంపితే గాని వారి సమస్యకు పరిష్కారం ఉండదని, లేకుంటే బంధువుల మధ్య పరువు పోతుందని భావించారని, ఈ క్రమంలో పథకం ప్రకారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకు రప్పించారని తెలిపారు. సంతోష్ మృతుడ్కెన కుమార్‌తో గొడవపడి అతడిని చంపే ఉద్దేశంతో తను తెచ్చుకొన్న కత్తితో కుమార్ మెడపై మొదటగా పొడవగా, శ్కెలజ అతడి చేతులు పట్టుకోగా సంతోష్ కత్తితో కుమార్ మేడపై, చాతిపై, మొకంపై పొడిచాడని, అతను తప్పించుకునే క్రమంలో శ్కెలజకు కత్తి పిడి వుడగా సంతోష్‌లకు కూడా చేతికి గాయాలయ్యాని తెలిపారు. ఆతర్వాత సంతోష్ మృతుడ్కెన కుమార్‌ను క్రింద పడేసి పెన్‌తో చాతిపై, పొట్ట భాగంలో పొడిచాడని, ఆతర్వాత సంతోష్, క్రింద పడి ఉన్న కుమార్ పొట్టపై, మేడపై కాళ్ళు పెట్టి నిల్చొని ఉండగా ఆ దగ్గర్లో ఉన్నవారు ఫోన్లో వీడియో తీస్తుండగా అది గమనించి మృతుడు చనిపోయినాడని భావించిన సంతోష్ తన భార్యతో కలిసి అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దొంగతుర్తి కి వెళ్లి నిందుతులను వారి ఇంటి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందుతుల వద్ద నుంచి నేరం చేసేందుకు ఉపయోగించిన కత్తి, రక్తం మరకలు గల బట్టలు, రెండు మొబ్కెల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## ఆత్మకూరు(ఎం)మండల ప్రజలకు మండల పోలీసు వారి విజ్ఞప్తి



**యాదాద్రి,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజున ఎస్సై ఎన్ కృష్ణయ్య పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈ మధ్య కాలంలో ఆలేరు మొటకొండూరు ఏరియాలో ఒకటేసారి వరుస ఇండ్లలో దొంగతనాలు అయినాయి. ఇంకా హయత్ నగర్ ఏరియా గొర్ల దొంగతనం జరిగింది. కావున మీరందరూ జాగ్రత్తగా ఉండి కొత్త వాళ్ళు వచ్చినపుడు పోలీసు వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వండి. పోలీసు వారితో పాటు ఉండి ఏటువంటి దొంగతనలు జరుగకుండా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అందుకోసం పోలీసు వారికి సహక రించాల్సింగా ఆత్మకూరు ఎస్సై ఎన్ కృష్ణయ్య మరియు పోలీసు సిబ్బంది విడుదల చేసిన ఒక్క ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## మహిళ చనిపోతూ ఆరుగురికి ప్రాణదానం..



**జోగులాంబ,29(పిసిడబ్ల్యూ న్యూస్):**ఉండవెల్లి మండలం.. బొంకూర్ గ్రామానికి చెందిన నర్స బాయ్ అనే మహిళ.. ప్రమాదవ శాత్తు క్రిందపడి చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ గురైన మహిళ.. అవయవ దానానికి ఒప్పుకున్న కుటుంబ సభ్యులు.. అవయవ దానం చేసిన మహిళకు ఘనంగా వీడ్కోలు పలికిన కర్నూల్ లోని కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది..నర్సా బాయ్ అవయలనుఆపదలో ఉన్న ఆరు మందికి దానం.. నర్సా బాయ్ అంతక్రియలకు భారీగా వైకుంఠ వాహనానికి పూలమాలలో అలంకరించిఅంతిమయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న గ్రామస్తులు...

## మల్దకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**మల్దకల్ :ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్దకల్ గ్రామానికి నిర్దేశించిన 63 ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో బాగంగా అట్టి అర్హులైన వారిని గుర్తించడానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మల్దకల్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి మరియు పంచాయితీ సెక్రెటరీ తిరుమలయ్య మరియు మిగతా మండలానికి సంబందించిన గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి శ్రీమతి సంగీతలక్ష్మి గారు మరియు ఎంపీ ఓ రాజశేఖర్ గారు గ్రామపంచాయతీ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది

## యూనివర్సిటీ ఇన్నోవేషన్ విజేతలను ప్రకటించిన బోయింగ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** యూనివర్సిటీ విద్యా ర్థులు ప్రాథమిక దశలో ఉన్న స్టార్టప్ వాణిజ్యవేత్తలతో కూడిన ఏడు బృందాలు బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్(బిల్డ్) పోటీ నాలుగో ఎడిషన్ 2024-25లో విజేతలుగా నిలిచినట్లు బోయింగ్ ఇండియా అండ్ సౌత్ ఏషియా ప్రెసిడెంట్ సలీల్ గుప్తే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ థ్రస్ట్ వర్క్స్ డైనెటిక్స్, నెక్సస్ పవర్, ఎక్స్ ట్రీవ్ ఇన్నోవేషన్స్, క్వాలివన్ టెక్నాలజీస్, రాఫా బయోనిక్స్, హైప్రిక్స్ ఏవియేషన్, త్రిశూల్ స్పేస్ జట్లు విజేతలుగా నిలిచాయని తెలిపారు. ఏరోస్పేస్, డిఫెన్స్, టెక్నాలజీ, సోషల్ ఇంపాక్ట్, సస్టెయినబిలిటీ రంగాల్లో తమ ఆలోచనలను స్పాన్సర్ చేసే ఈ విజేత జట్లకు రూ.10 లక్షల ఆర్థిక గ్రాంట్ లభిస్తుందన్నారు.

## వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన జయశంకర్ ఫౌండేషన్

**రేగొండ,ఏప్రిల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి రేగొండ మండల కేంద్రంలోని పేద కుటుంబానికి చెందిన కూరాకుల వెంకటేష్ మొబైల్ షాప్ లో పని చేసుకుంటూ అతని భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదవశత్తు కార్ యాక్సిడెంట్ కావడంతో అతనిని వెంటనే హనుమకొండ గార్డెన్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగింది పేద కుటుంబం మైన పరిస్థితి లో వారు జయశంకర్ ఫౌండేషన్ వాళ్ళని ఆశ్రయించారు విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ వెంటనే హాస్పిటల్ కి వెళ్లి వారి కుటుంబాన్ని పరమర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వెంకటేష్ కి మనోధైర్యాన్ని కల్పించారు. డాక్టర్లతో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఫౌండేషన్ రేగొండ మండల ఇన్చార్జి ఆకుల ప్రతాప్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి, మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !



ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హాషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్చిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమానవీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.




# పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

- సభలను అత్యవసరంగా సమావేశ పర్చండి
- మోడీకి కాంగ్రెస్ అగ్రనేతల లేఖ



**న్యూఢిల్లీ,ఏప్రిల్29:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళులర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ- సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు- అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. టు-వంటి ముఖ్యమైన సమావేశానికి ప్రధాని మోదీ వచ్చి అక్కడ జరిగిన సంఘటనలను వివరించి ఉంటే బాగుండేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ పార్లమెంటు- సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ దాడి ఘటన భద్రతా లోపాలను చూపిస్తోందని.. ఈ క్రమంలో భద్రతా లోపాలు ఎందుకు జరిగాయి.. వాటిని ఏ విధంగా సరిచేస్తున్నారు అనే దానిపై ప్రధాని మోదీ జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఉగ్రవాదంపై దేశం ఏకమైందని.. ప్రపంచానికి సందేశం ఇవ్వడానికి పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లేఖలో కోరారు. ఉగ్రవాద దాడుల ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితిని ఎదుర్కోవడానికి సమిష్టి సంకల్పాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.అయితే బైసరన్ లోయ తెరిచిన విషయం తమకు తెలియదని కేంద్రం తెలిపింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు.

# నేడు అక్షయ తృతీయ పుణ్యతిథి

## - శుభకార్యాలకు మంచిదని పండితుల ఉవాచ

**తిరుమల,ఏప్రిల్29:** అక్షయమంటే క్షయం కానిది. ఈ రోజు అంటే బుధవారం అక్షయ తృతీయ హిందువులకు చాలా ప్రత్యేకమైన, పవిత్రమైన రోజు. ఈ పండుగను ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షం మూడో రోజు వస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 30న వచ్చింది.అక్షయ తృతీయ రోజున వివాహం, గృహప్రవేశం, కొత్త వ్యాపారం లాంటి శుభ కార్యక్రమాలు ప్రారంభించడానికి, దానధర్మాలు చేయడానికి ఉత్తమమైనదిగా పరిగణిస్తాయ. అక్షతయ తృతీయరోజున చేసే అన్ని మంచి పనులు శాశ్వత ప్రభావాన్ని చూపుతాయి. పురాణాల ప్రకారం ఈ రోజునే శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడాడని ప్రతీతి. పరమశివుడు కుబేరుడిని సంపదలకు సంరక్షకుడిగా నియమించాడు. ఇక, అక్షయ తృతీయ రోజు కేవలం మతపరంగానే ముఖ్యమైనది కాదు. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, విజయాన్ని పొందడానికి గొప్ప అవకాశాన్ని కూడా ఇస్తుందని పండితులు చెబుతారు. అయితే, లక్ష్మీదేవి కటాక్షం దక్కాలంటే ఆమెకు ఇష్టమైన మంచి పనులనే చేయాలి. అక్షయ తృతీయ నాడు విష్ణువు, లక్ష్మీ దేవికి ఆచారం ప్రకారం పూజించాలి. అక్షయ తృతీయ రోజున చేసే దానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహారం, బట్టలు, బంగారం, ఆవు, గొడుగు మొదలైన వాటిని దానం చేస్తే చాలా శుభప్రదం అంటారు. చేపట్టిన పనులు విజయవంతమై ఫలవంతమైనదిగా జీవితంలో ఆనందం, శ్రేయస్సు పెరుగుతుందని నమ్ముతారు. అక్షయ తృతీయ రోజున ఏదైనా కొత్త పని చేయడాన్ని శుభప్రదంగా భావిస్తారు. కొత్తగా ఆస్తి లేదా ఇంకేదైనా కొనేందుకు, ఎక్కడైనా పెట్టుబడి పెట్టేందుకు అక్షయ తృతీయ అనుకూలమైన రోజుగా భావిస్తారు.ఈ రోజున బంగారం, వెండి, వాహనం, ఇల్లు లేదా భూమిని కొంటే శుభం కలిగి అదృష్టం నడిచొస్తుందని భావిస్తారు. అందుకే అక్షయ తృతీయ రోజు బంగారం కొనడం ఓ సెటిమెంట్‌గా భావిస్తారు.



# అడ్డూఆపూ లేని అవినీతి!



అవినీతిపై ప్రభుత్వాల పోరాటం ఎప్పుడు మొదలైందో తెలియదు గానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా, ఆ పోరాటం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. పుట్టలకొద్దీ వెలుగుచూస్తున్న అవినీతిపరుల బాగోతాన్ని చూస్తుంటే, మన నేతల చేతలు మాటలకే పరిమితమవుతున్నాయని అనిపించకమానదు. పత్రికల్లో పతాక శీర్షికలకు ఎక్కుతున్న అవినీతిపరుల నిర్వాకాన్ని చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మొన్నటికి మొన్న వందకోట్ల అవినీతి తిమింగలాన్ని అవినీతి నిరోధక శాఖ అరెస్ట్ చేసిందన్న వార్త తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును పర్యవేక్షించిన ఓ ఉన్నతాధికారిపై ఎసిబి జరిపిన దాడుల్లో దాదాపు వంద కోట్ల రూపాయల విలువైన అక్రమాస్తులు బయట పడ్డాయి. సదరు మహాశయుడు భారీయెత్తున పొలాలు, విల్లాలు, నగానట్రా సమకూర్చుకున్నట్లు వెల్లడైంది. సోదాలు ఇంకా జరుగుతున్నందున ఈ ఆస్తుల విలువ ఎంతకు చేరుతుందో అంచనా వేయలేం.ఈ కేసులో నిజానిజాలు ఎలా ఉన్నా, పత్రికల్లో వచ్చిన ఈ వ్యవహారాన్ని చూసి, ఈ దేశంలో అవినీతి ఎప్పుడు అంతమవుతుందోనని సామాన్య జనం నిట్టూర్పు విడిచి ఉండవచ్చు. కానీ, అవినీతికి చిరునామాగా మారిన రాజకీయ వ్యవస్థ మారనంతకాలం అవినీతిని దేశంనుంచి పారదోలడం అత్యాసే అవుతుందని మాత్రం ఘంటాపథంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చుమీరుతున్న అవినీతి గురించి సర్వోన్నత న్యాయస్థానం సైతం పలు సందర్భాల్లో ఆందోళన వెలిబుచ్చినా మన నాయకమ్మన్యులలో చలనం మాత్రం కలగడం లేదు. పటుతరమైన చట్టాలు చేసి, అవినీతిపై ఉక్కుపాదం మోపి అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన రాజకీయ నేతలే కాసులకు కక్కుర్తిపడి, దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారు. అవినీతిని అరికడతామంటూ ప్రతినలు పలికే నేతలు ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తించడం దౌర్భాగ్యం కాక మరేమిటి? అవినీతి కేసులలో ఇరుక్కుని బెయిల్ పై బయటకు వచ్చినవారే అక్రమాలను అరికడతామంటూ ప్రగల్భాలు పలుకుతుంటే నమ్మడం ఎలాగంటూ సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీయే ఒక సందర్భంలో ఆక్రోశం వెలిబుచ్చారంటే రాజకీయాలు నైతికంగా ఎంతగా పతనమయ్యాయో అర్థం చేసుకోవచ్చు.లోక్‌సభకు కొత్తగా ఎన్నికైనవారిలో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆ మధ్య అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫారమ్స్ సంస్థ చేపట్టిన అధ్యయనంలో తేలడం ఇందుకు మరో ఉదాహరణ. ఆ మాటకొస్తే, అవినీతిని అరికట్టేందుకు మనకు ఉన్న సంస్థలు, చట్టాలు బోలెడు. అవినీతి నిరోధక శాఖ, కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు, అవినీతి నిరోధక చట్టం, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్, ప్రజావేగుల చట్టాలు, సమాచార హక్కు చట్టం వంటివి అనేకం ఉన్నా, అవినీతి అణువైనా తగ్గకపోవడానికి కారణాలు అనేకం. దర్యాప్తు సంస్థలు ఎంతో శ్రమించి అవినీతిపరులను గుర్తించి అరెస్టు చేస్తున్నా, ఆయా కేసులలో శిక్షపడుతున్నది కొద్దిమందికి మాత్రమేనంటే ఆశ్చర్యం కలుగకమానదు. చట్టాలలోని లొసుగులు, న్యాయస్థానాల్లో ఏళ్లూపూళ్లూ పడుతున్న విచారణ, సరైన సాక్ష్యాధారాలు చూపలేకపోవడం వంటివి ఇందుకు కొన్ని కారణాలుగా చెప్పుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే జనాభాతో కిటకిటలాడే ఆసియా దేశాలలో అవినీతి మరీ పెచ్చరిల్లిపోతోంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన ర్యాంకుల్లో మొత్తం 180 దేశాల జాబితాలో భారత దేశానిది 96వ స్థానం. ఈ ర్యాంకు ఏ ఏటికాయేడు అంతకంతకు దిగజారిపోతూ ఉండటం మరీ సిగ్గుచేటు. ఇక పాకిస్తాన్ వంటి దేశాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ప్రపంచవ్యాప్తంగా ఏటా ట్రిలియన్ డాలర్లు అవినీతిపరుల ఖాతాల్లోకి చేరుతోందంటూ ఆ మధ్య ఐక్యరాజ్య సమితి సైతం ఆందోళన వెలిబుచ్చింది. అవినీతికి అడ్డుకట్ట వేయగలిగితే ప్రభుత్వాలకు మరింత ఆదాయం సమకూరుతుందనడంలోనూ, ప్రజల జీవితాలు మెరుగుపడతాయనడంలోనూ సందేహం లేదు.అయితే పిల్లిమెడలో గంట ఎవరు కడతారన్నదే ప్రశ్న. అవినీతి నిర్మూలన ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. ప్రజలూ కీలక పాత్ర పోషించ వలసిందే. అవినీతికి తాము దూరంగా ఉండటంతోపాటు అవినీతిపరులను ఎక్కడికక్కడ నిలదీయగలగాలి. ప్రజాచైతన్యం రగిలితే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడతాయి. అదే సమయంలో ప్రభుత్వాలు చట్టాలలోని లొసుగులను సవరించి, చట్టాలను లోపరహితంగా రూపొందించాలి. అవినీతిపరులకు కఠిన శిక్షలు విధించేలా చట్టాలను సవరించాలి. ప్రభుత్వ కార్యకలాపాలను వీలైనంతవరకూ ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్వహిస్తే అవినీతికి ఆస్కారం ఉండదు. బొగ్గు గనులను వేలం వేసేందుకు ఆన్‌లైన్ విధానం తీసుకురావడం వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందన్న వాస్తవాన్ని విస్మరించకూడదు.



# ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్

**- 2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన**

ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగష్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరదించుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న ఎన్టీఆర్, నీల్ సినిమా గ్లిమ్స్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వారం క్రితం యంగ్ టైగర్ ఈ సినిమా సెట్స్ లో పాల్గొన్నారు.

# హీరోల కోసం త్రివిక్రమ్ చూపు

**- వెంకటేశ్‌తో చేస్తాడన్న ప్రచారం**



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పైనే అందరి చూపు ఉన్నా..ఆయన చూపు ఎవరి వైపు అన్నదే ఇప్పుడు చర్చ. నిత్యం పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాలతో త్రివిక్రమ్ కాంపౌండ్ కళకళలాడేది. కానీ ఇప్పుడు వెలవెల బోతోంది. త్రివిక్రమ్ తో సినిమా చేసేందుకు హీరోలు దొరకని పరిస్థితి. హీరో అంటే ఇక్కడ స్టార్ హీరోలండి బాబు. ఈ పరిస్థితి రావడానికి కారణం కూడా మన గురూజీనే. కేవలం స్టార్ హీరోలతో మాత్రమే సినిమాలు చేస్తానని పట్టుబడతాడు. అదే దెబ్బ కొట్టేసింది. ఎందుకంటే స్టార్ హీరోలు అందరూ పాన్ ఇండియా బడ్జెట్ లో చేసేస్తున్నారు. పైగా రియలస్టిక్ సినిమాలకే జెండా ఊపుతున్నారు. క్లాస్ సినిమాలు తీసే త్రివిక్రమ్ కు ఇది అడ్డంకిగా మారింది. బన్నీతో సినిమా ఉంటుందని ప్రచారం జరిగినా.. అది ఇప్పట్లో ఉండేలా కనిపించలేదు. అట్లీ మూవీ అయ్యాకే ఉంటుంది. దానికి ఇంకో మూడేళ్లు పడుతుంది. అప్పటి దాకా ఖాళీగా ఉండటం కన్నా వెంకటేశ్ తో తీస్తే బెటర్ అంటున్నారు. కానీ దానికి త్రివిక్రమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావట్లేదు. త్రివిక్రమ్ తో చేయడానికి వెంకీ సిద్ధంగానే ఉన్నాడు. ప్రస్తుతం భారీ హిట్ తో ఖాళీగా ఉన్నాడు. కాబట్టి వెంకీతో మూవీ చేసి తానేంటూ త్రివిక్రమ్ నిరూపించుకుంటే బెటర్ అంటున్నారు ఆయన ఫ్యాన్స్. వెంకీ నటించిన ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు త్రివిక్రమ్ డైలాగులు రాశాడు. ఇద్దరి కాంబోలో వచ్చిన నువ్వు నాకు నచ్చావ్ పెద్ద హిట్. కాబట్టి మళ్లీ ఓ మూవీ చేస్తే బాగుంటుందని వీరి ఫ్యాన్స్ అంటున్నారు. మరి త్రివిక్రమ్ ఏం చేస్తాడో చూడాలి.

# గురునానక్ పాత్రలో అమీర్ ఖాన్ పోస్టర్

**- అది నకిలీదంటూ టీమ్ స్పష్టీకరణ**

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్.. సిక్కు మతస్థుల దైవం అయిన గురునానక్ బయోపిక్ చేస్తున్నట్లు అతడి రూపంలో ఉన్న ఒక పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.. తాజాగా ఈ వార్తలపై అమీర్ ఖాన్ టీమ్ స్పందించింది. ఆ పోస్టర్ పూర్తిగా నకిలీదని, అది కృత్రిమ మేధస్సు ద్వారా సృష్టించిన పోస్టరని టీమ్ చెప్పుకోచ్చింది. ఈ విషయంపై అమీర్ ఖాన్ టీం స్పందిస్తూ.. గురునానక్‌గా అమీర్ ఖాన్‌ను చూపిస్తున్న పోస్టర్ పూర్తిగా నకిలీది. దానిని ఎఐ ద్వారా తయారు చేశారు. అమీర్ ఖాన్‌కు అలాంటి ప్రాజెక్ట్‌తో ఎలాంటి సంబంధం లేదు. ఆయన గురునానక్‌ను ఎంతో గౌరవిస్తారు. ఎలాంటి అగౌరవకరమైన చర్యలకు ఆయన మద్దతు ఇవ్వరు. దయచేసి ఇలాంటి నకిలీ వార్తలను నమ్మవద్దని పేర్కొన్నారు.ఈ పోస్టర్‌ను ఒక నకిలీ యూట్యూబ్ ఛానెల్ ద్వారా వ్యాప్తి చేయడంతో సిక్కు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనపై శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి కూడా ఫిర్యాదు అందింది. ఇది మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు జరిగిన ఉద్దేశపూర్వక ప్రయత్నంగా ఉందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా, అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ ఈ మోసాన్ని వెంటనే బహిరంగంగా ఖండించాలని, తమకు దీనితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది.





# వరుణ్ తేజ్..మేర్లపాక కాంబోలో మూవీ

బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్ తో డౌన్ ఫాల్ లో ఉన్నాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. ఎన్నో ఆశలు పెట్టుకున్న మట్కా మొదటి ఆటకే మకాం సర్దేసింది. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని కథలపై దృష్టి పెట్టిన ఈ మెగా హీరో యంగ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు కొరియన్ కనకరాజ్ అనే క్రేజీ టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని ఆచార్య సెట్ లో జరుగుతుంది. సినిమాలో వచ్చే ఐటమ్ సాంగ్ కోసం అక్కడ నిర్మించిన ప్రత్యేక సెట్స్ లో సాంగ్ షూట్ చేస్తున్నారు. ఈ కోసం హాట్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నారు. హుషారు, బంగార్రాజు వంటి సినిమాలలో మెప్పించిన దక్షా నాగర్కర్ కొరియన్ కనకరాజ్ లో వరుణ్ తేజ్ తో కలిసి ఆడిపాడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని భావిస్తున్నాడు. ఈ సినిమా కోసం వరుణ్ తేజ్ తైక్వాండో లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్ లో 15వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. మరి వరుణ్ ఆశను మేర్లపాక గాంధీ నెరవేరుస్తాడో లేదో రానున్న రోజుల్లో తెలుస్తుంది.




# హిట్-3తో వస్తున్న నాని

హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పుడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి థండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.



# చిత్రదర్శకురాలుకు అరుదైన గౌరవం

**- ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీలో కపాడియాకు చోటు**

భారతీయ చలనచిత్ర దర్శకురాలు పాయల్ కపాడియాకి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 జ్యూరీలో పాయల్ చోటు దక్కించుకున్నారు. గతేడాది పాయల్ దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్స్ అనే చిత్రం కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గ్రాండ్ పిక్స్ అవార్డు గెలుచుకున్న విషయం తెలిసిందే. ముంబై, కొంకణ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ చిత్రం మహిళా స్నేహం, ప్రేమ ఆకాంక్షల గురించి రూపొందించబడింది. ఈ సినిమా విడుదలై ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. 30 సంవత్సరాల తర్వాత కేన్స్ ఫెస్టివల్‌లో నిలిచిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అయితే తాజాగా పాయల్ కపాడియా జ్యూరీ మెంబర్‌గా చోటు దక్కించుకుంది. ఈ వేడుకలో ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ అధ్యక్షురాలిగా ఫ్రెంచ్ నటి జూలియెట్ బినోష్ వ్యవహరించనుండగా.. జ్యూరీలో పాయల్‌తో పాటు హాలీవుడ్ నటి హాలీ బెర్రీ, ఇటాలియన్ నటి ఆల్బా రోర్‌వాచర్, కొరియన్ దర్శకుడు హాంగ్ సాంగ్సూ, కాంగోలీస్ దర్శకుడు డైయెడో హమాడి, మెక్సికన్ దర్శకుడు కార్లోస్ రేగాడాస్, ఫ్రెంచ్-మొరాకన్ రచయిత్రి లీలా స్లిమాని కూడా సభ్యులుగా చోటు దక్కించుకున్నారు. గతేడాది దర్శకురాలిగా ఎంట్రీ ఇచ్చిన పాయల్ ఈసారి జ్యూరీ సభ్యురాలిగా కేన్స్‌లో భారతీయ సినిమాకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ చలనచిత్రోత్సవం మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో జరగనుంది.

